## '108'లో ఉద్యోగవకాశాలు

హయత్‌నగర్, జనవరి 24: 108 ఈఎంఆర్ఐ–హెచ్‌ఈఆర్ఎఫ్‌లో ఆపరేషన్స్ ఎగ్జిక్యూటీవ్‌గా పనిచేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి నేరుగా దరఖాస్తులను కోరుతున్నట్లు రంగారెడ్డి జిల్లా ప్రోగ్రాం అధికారి వసంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీటెక్ పూర్తిచేసి ఏడాదిపాటు అనుభవం కలిగి ఉండాలన్నారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా, గుండ్ల పోచంపల్లి, దేవరయాంజాల్ ఈఎంఆర్ఐ కార్యాలయంలో హాజరు కావాలన్నారు. ఈనెల 22న ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు తమ బయోడేటాను సమర్పించాలన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న మూసారాంబాగ్ కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి, అధికారులు

మలక్‌పేట, జనవరి 24: ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని మూసారాంబాగ్ కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా బుధవారం బాలదానమ్మ బస్తీలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సింగిల్ విండో కౌంటర్లను చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ మోయిన్, యూనియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీను బాబు, యూసీడీ పీఎం స్వయ నిధి ఇన్‌చార్జి యుగేందర్, డీఎంహెచ్ఓ బ్రిడ్జిస్ ఉన్నీసా, డాక్టర్ ప్రణీత్, టీబీ డాక్టర్ సౌజన్య, టీబీ అవేర్‌నెస్ ఇన్‌చార్జి శ్రీనివాస్, ఆధార్ కరెక్షన్ ఇన్‌చార్జి నసీర్, డివిజన్ నాయకులు దినేశ్, సురేందర్, ప్రభాకర్, లక్ష్మణ్, రాకేశ్, పాల్గొన్నారు.



ఆర్టీసీ డిపో–1లో జరిగిన డ్రైవర్స్‌డే వేడుకల్లో పాల్గొన్న ట్రాఫిక్ సీఐ బాలు చాహ్వాన్, డిపో మేనేజర్లు విజయ్, శ్రీనివాస్

# డ్రైవర్ లేనిదే అభివృద్ధి లేదు

### వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాలు చాహ్వాన్

హయత్‌నగర్, జనవరి 24: డ్రైవర్ లేనిదే అభివృద్ధి జరగదని వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాలు చాహ్వాన్ అన్నారు. బుధవారం 'డ్రైవర్స్‌డే' సందర్భంగా హయత్‌నగర్ 1, 2 డిపోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ట్రాఫిక్ సీఐ బాలు చాహ్వాన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ సంస్థకు మూల స్తంభమే డ్రైవర్ అని, ఆయన లేనిది బస్ చక్రాలు కూడా కదలవన్నారు. ఆర్టీసీలో అన్ని వృత్తుల కన్నా డ్రైవర్ ఉద్యోగం చాలా కష్టమన్నారు. బస్సును స్టేజీ, స్టేజీకి ఆపుతూ ప్రయాణికులను సాధారంగా ఆహ్వానిస్తూ కాలంతో పరుగెత్తుతారని కొనియాడారు. ట్రాఫిక్ సమస్యతోపాటు మహాలక్ష్మి స్కీమ్ నేపథ్యంలో రోజుకు దాదాపు 50 లక్షల ప్రయాణికులను సురక్షితమైన గమ్యస్థానాలకు చేరుస్తుంటారని తెలిపారు. అనంతరం సర్వీసులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా విధులు నిర్వహించిన ఉత్తమ డ్రైవర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్లు జలగం విజయ్, శ్రీనివాస్, సహాయ మేనేజర్లు విజయకుమారి, రమాదేవి, శ్రీనివాస్, శ్యామ్‌సుందర్, మైస నరేశ్, వీరస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.



దిల్‌సుఖ్‌నగర్ బస్ డిపోలో ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్ఐ గంగాధర్, ఏఎస్ఐ మనోహర్‌రెడ్డి

## నిబంధనలు పాటించాలి.. ప్రమాదాలు నివారించాలి

**మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్**

మలక్‌పేట, జనవరి 24: ఆర్టీసీ డ్రైవర్లు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు నివారించాలని మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం మలక్‌పేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్ డిపోలో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో ఆర్టీసీ బస్సులతోనే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని.. ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ హరి, ట్రాఫిక్ ఎస్ఐ గంగాధర్, ఏఎస్ఐ మనోహర్‌రెడ్డి, సిబ్బంది, ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డులుగా.. ప్రభుత్వ కార్యాలయాలు

- దుర్గంధభరితంగా దవాఖానలు, జలమండలి ఆఫీసులు
- గుట్టలుగా పేరుకుపోయిన చెత్తకుప్పలు
- పట్టించుకోని పారిశుధ్య సిబ్బంది
- సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్న అధికారులు



సరూర్‌నగర్ సబ్ రిజిస్ట్రార్, ఐసీడీఎస్ కార్యాలయాల చుట్టూ పేరుకుపోయిన చెత్త

బడంగ్‌పేట, జనవరి 24: ప్రభుత్వ కార్యాలయాలు డంపిగ్ యార్డులను తలపిస్తున్నాయి.. గుట్టలుగా పేరుకుపోయిన చెత్తకుప్పలతో దవాఖానలు, ప్రభుత్వ కార్యాలయాలు దుర్గంధబరితంగా తయారయ్యాయి. ఎటు చూసిన చెత్తకుప్పలు పేరుకుపోవడంతో పాటు దుర్గంధం వెదజల్లుతోంది.. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సరూర్‌నగర్ పాత మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో భారీగా చెత్త పేరుకుపోవడంతో డంపింగ్ యార్డుగా మారిపోయింది. అదే విధంగా తాగునీటి ట్యాంక్‌కు పైకప్పు సరిగా లేదు.. ట్యాంకు పక్కనే చెత్త పేరుకుపోవడంతో రోగలు వస్తాయని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగుల, ట్రెజరరీ, ఎంఈవో కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, యునాన్ని ఆస్పత్రి, టీబీ ఆస్పత్రి, పశు వైద్యశాల, గ్రంథాలయం, మండల రెవెన్యూ కార్యాలయం వంటి సముదాయాలు ఉన్న చోట చెత్త పేరుకుపోయిన అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదు. చెత్త పేరుకుపోవడం వలన దోమలు, ఈగలకు నిలయంగా మారి.. అనేక రకాల వ్యాధులు వస్తాయని ప్రజలకు అవగాహన కల్పించే అధికారులు వారి చుట్టున్న చెత్తను మాత్రం తొలగించే ప్రయత్నం చేయడం లేదు. ప్రతి రోజు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే వందల మంది అక్కడ కూర్చున్నంత సేపు ముక్కు మూసుకుంటున్నారు. పారిశుధ్యం లోపిస్తే కలరా, మలేరియా, చికున్ గున్యా, గెండీ, టైఫాయిగ్ వంటి వ్యాధులు వస్తాయని.. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# లింగ వివక్షను అధిగమించాలి



సాయినగర్ ప్రభుత్వ ఉన్నత బాలిక పాఠశాలలో ప్రసంగిస్తున్న నాంపల్లి మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్యారా లీగల్ వలంటీర్ పి.సత్యనారాయణ రాజు తదితరులు

సైదాబాద్, జనవరి 24: లింగ వివక్షను అధిగమించేందుకు అమ్మాయిలు అవగాహన పెంచుకోవాలని నాంపల్లి మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్యారా లీగల్ వలంటీర్ పి.సత్యనారాయణ రాజు తెలిపారు. మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు బుధవారం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలోని కాచిగూడ ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో లింగ వివక్షను అధిగమించడానికి అమ్మాయిలు తమ హక్కుల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. బేటీ బచావో బేటీ పడావో (ఆడ పిల్లలను రక్షించండి, ఆడ పిల్లలను చదివించండి) కార్యక్రమాన్ని 2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన వారోత్సవాలు జరుపుకొనే సందర్భంగా బాలికా దినోత్సవాన్ని అవగాహన కార్యక్రమంగా జరుపుకోవటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.అనిత, ఉపాధ్యాయులు రాజారావు, టి.రాధిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వర్దయ్య కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

## అవుట్‌లెట్ సమస్యపై అధికారులతో సమీక్షిస్తా

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, జనవరి 24: డివిజన్‌లోని పలుచోట్ల వర్షపునీటి పైపులైన్ అవుట్‌లెట్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి సంబంధిత అధికారులతో సమీక్షిస్తానని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తెలిపారు. బుధవారం హయత్‌నగర్ డివిజన్‌లోని వర్దయ్య కాలనీలో కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో వర్షపునీటి పైపులైన్‌కు అవుట్‌లెట్ కనెక్షన్ లేకపోవడంతో వరదనీటిలో డ్రైనేజీ కలువడం వల్ల ఖాళీ ప్రదేశాల్లో మురుగు నీరు చేరి దుర్వాసన వెదజల్లుతుందన్నారు. దాంతో కాలనీల్లో దోమల బెడద అధికమవుతుందన్నారు. సంబంధిత అధికారులతో చర్చించి కాలనీలో అవుట్‌లెట్ సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వర్దరాజ్, వెంకట్‌రెడ్డి, వెంకట్‌చారి, వెంకటేశ్వర్‌రావు, ఖయ్యుమ్, లింగమ్మ, కాలనీవాసులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR**

**O.S.No. 20 OF 2024**

**Between:**
1. **SRI KETHIREDDY RAM NARSIMHA REDDY,** S/o Late Janardhan Reddy, Age: 75 Years, Occ : Agriculture, (Aadhar No.3494 2833 4585).
2. **SMT KETHIREDDY JALAJATHA REDDY**, W/o Ram Narsimha Reddy, Age: 73 Years, Occ:House Wife,(Aadhar No.9297 0462 7465 ).
3. **SRI KETHIREDDY PRASANE KUMAR REDDY,** S/o. Ram Narsimha Reddy, Age: 53 Years, Occ : Agriculture, R/o H.No.4-59, Vallala Village, Shaligouramam Mandal,Nalgonda District, Telangana, (Aadhar No.5594 5103 1377 ).
4. **SRI KETHIREDDY VISHNU PRAVEEN REDDY** S/o. Ram Narsimha Reddy, Age: 43 Years, Occ: Private Employee,
5. **SMT LANKALA SWAPNA,** W/o Lankala Sitaram Reddy , S/o. Ram Narsimha Reddy, Age: 48 Years, Occ:House Wife.(Aadhar No. 8691 7309 7170). Plaintiff No.1,2,4 and 5 are R/o Plot No.137, Flat No. 302, Amathi Homes, Sri Laxminagar, L.B.Nagar, Mansoorabad Village, Saroornagar Mandal, Ranga Reddy District ...Plaintiffs

AND

1. SRI T. SRINIVAS REDDY, S/o. Venkat Reddy, Age: 65 Years, Occ : Agriculture, R/o House No.3-1-190, Kakathiya Colony, Road No.7, L.B.Nagar, Hyderabad, Ranga Reddy District.
2. All Concerned ...Defendants

**SUMMONS TO CONCERNED PERSONS**

Whereas the plaintiffs have filed the above suit for declaring the plaintiffs herein as the only legal heirs of **LATE KETHIREDDY PRASHANTH REDDY, S/o. RAM NARSIMHA REDDY.**
If any person or persons have any objection on the above case, please appear before the Hon'ble court on 12-02-2024 at 10.30 am either in person or pleader, otherwise the suit will be determined in exparte.

(ORDER OF THE COURT)
**Sd/- SAMUDRALA SRINIVASA RAO**
ADVOCATE
COUNSEL FOR PLAINTIFFS

**BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES CONSUMER DISPUTES REDRESSAL, RANGA REDDY DISTRICT AT : L.B.NAGAR**
**EXECUTION APPLICATION NO. EA/14/2023**
**IN**
**COMPLAINT CASE NO. CC/104/2017**

Between:
Mr.N. Edukondalu,
S/o Late Mr. N. Anjaneyulu,
Died Per LR's
N.Shivanagendramma and others
.Petitioners/Complainants
And
Mrs. Bobbili Bharathi and 6 others
…Respondents No.1 to 3 & 7/ Opposite Parties

To
1. Mrs. Bobbili Bharathi,
W/o Late Mr. B. Governdhan Reddy, Aged 49 Yrs.
2. Miss Bobbili Suma Reddy
D/o Late Mr. Governdhan Reddy, Aged 24 Yrs,
3. Mr. Bobbili SaiTeja Reddy
S/o Late Mr. Goverdhan Reddy, Aged 20 Yrs,
Respondent No.1 to 3 are R/o.H.No. 17-2-630/6, SRTMadannapet, Saidabad, Hyderabad.
4. M/s.Pragati Townships Private Limited, having its office at Sri Amaralingeshwara Towers, 3-11-472/1, above Axis Bank, L.B.Nagar, R.R. District rep by its Authorized Signatory.
…Respondents No.1 to 3 & 7/Opposite Parties

The above Execution Application has been filed by my client for non-compliance of orders in CC No. 104/2017, dated 21-10-2019 against you and the said Execution Application stands posted to 09.02.2024 for your appearance. You are, therefore, hereby directed to appear before the Honourable Commission on the above date at 10.30 AM either in person or through your counsel, failing which the matter will be decided by the Honourable Court in your absence as per law.

/BY THE ORDER OF THE HONOURABLE COURT/
**Sd/- K.RAJASHEKAR, Advocate**
#6-3-249/2/307, Flat No.307
Gayatri Apartments, Road No.1,
Banjara Hills, Hyderabad-500034
krsadvocates@gmail.com,
Mob. No. +91 7273994999

**PUBLIC NOTICE**

Date: 24-01-2024

The Notice is hereby given to General Public that our client is intending to purchase Title Investigation Report in respect of all that Piece and parcel of dry land in **Survey No.842Ac 0.07gts** out of total extent of Ac. 4.20 Gts, situated in Mankhal Village,Maheswaram Mandal, Ranga Reddy District, under registration with the Sub-Registrar, Maheswaram, Telangana. bounded by: -North: ORR Service Road, South: Land in Survey No. 832/P, East: Neighbor's Land, West: ORR Service Road and all that Piece and parcel of dry land in **Survey no. 832 to an extent of Ac 2.10gts** situated in Mankhal Village,Maheswaram Mandal, Ranga Reddy District, under registration with the Sub-Registrar, Maheswaram, Telangana. bounded by: -North: Survey No. 842, South: Road,East: Survey No. 832,West: Road,from **Sri. N. Ramakrishna Rao, Smt N. Sujatha, are the collective owners for the survey no. 832 to an extent of Ac 2.10gts and in Survey No. 842 Ac 0.07Gts, total admeasuring to an extent of Ac. 2.17 Gts.**Any person having or claiming any right, interest, claim, demand or benefit whatsoever in respect of the Schedule Property by way of sale, exchange, mortgage, gift, trust, development rights, inheritance, bequest, possession, lease, license, tenancy, lispendens, lien, charge, maintenance, easement or under any Agreement or Power of Attorney whatsoever or otherwise howsoever, is hereby required to notify the same in writing with documentary proof thereof to the undersigned at the address as mentioned below, within Seven (7) days from the date hereof, failing which it shall be construed that either there is no claim, demand, right or interests whatsoever in or over the Schedule Property adverse to the aforesaid owner or the same has been waived for all intents and purposes and sale shall be completed.

**Sd/- Praveen Kumar Jain**
B.A., LL.M, Advocate
H.No. 14-1-18, Near Police Station
Mangalhat, Hyderabad-500006
Cell: 9851609064

# ముంపు నుంచి విముక్తి..!

- అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి




అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, జనవరి 24: నియోజకవర్గంలోని పలు కాలనీల్లో వరద ముంపు సమస్య నుంచి కాలనీవాసులకు శాశ్వతంగా విముక్తి కల్పించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెండింగ్ పనుల మీద తన కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని క్రిస్టవిల్లాస్ వద్ద నూతనంగా నిర్మించనున్న స్టామ్ వాటర్ డ్రైన్స్ నిర్మాణ పనులపై చర్చించామన్నారు. సాగర్ కాంప్లెక్స్ నుంచి గుర్రంగూడ అటవీ ప్రాంతం మీదుగా పాపిరెడ్డి కాలనీ కమాన్ వద్ద వరకు స్టామ్ వాటర్ డ్రైన్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. పాపిరెడ్డి కాలనీ దిగువ ప్రాంతం నుంచి మునగనూరు వరకు మరో స్టామ్ వాటర్ డ్రైన్స్ నిర్మాణాలు ప్రారంభించడానికి సన్నాహాలు చేపట్టాలని ఆదేశించారు. దీనికి నిధులు మంజూరయ్యాయని వివరించారు. అధికారులు, కాంట్రాక్టర్లతో యుద్ధప్రాతిపదికన పనులు చేయాలని, సకాలంలో పూర్తయితే చుట్టుపక్కల కాలనీవాసులకు ముంపు సమస్యల నుంచి పూర్తిస్థాయిలో విముక్తి లభిస్తుందన్నారు. నియోజకవర్గం పరిధిలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడమే తన లక్ష్యమన్నారు. ప్రణాళికాబద్ధంగా మరికొన్నింటిని పూర్తిచేస్తామని హామీనిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, ఇరిగేషన్ డీఈ పవన్, వాటర్ వర్క్స్ మేనేజర్ సిరివెన్నెల పాల్గొన్నారు.

## జలమండలి ఎండీని కలిసిన కార్పొరేటర్

సైదాబాద్, జనవరి 24: జలమండలి నూతన ఎండీగా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రెడ్డిని బుధవారం సైదాబాద్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ బుధవారం ఆయన కార్యాలయంలో కలిసి డివిజన్‌లో మురుగునీటి సమస్యలను సత్వరమే పరిష్కరించటానికి ప్రత్యేకంగా మినీ ఎయిర్‌టెక్ వాహనాన్ని కేటాయించాలని, శంకేశ్వర్‌బజార్‌లో సివరేజీ పైపులైన్ నూతన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేసి, ఆయనకు శాలువాకప్పి సత్కరించారు.



బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన ఆనంద్ గౌడ్‌కు శాలువాకప్పి శుభాకాంక్షలు తెలుపుతున్న యువ మోర్చా రాష్ట్ర నాయకులు లింగాల హరిగౌడ్ తదితరులు.

– సైదాబాద్, జనవరి 24

## హయత్‌నగర్‌లో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్రాంచ్

జూబ్లీహిల్స్, జనవరి 24: ప్రముఖ ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బుధవారం హయత్‌నగర్‌లో అత్యాధునిక శాఖను ప్రారంభించింది. తెలంగాణలోని 33 జిల్లాల్లో 64 శాఖలతో విస్తరించి ఉన్న బీఓఎమ్ హయత్‌నగర్ బ్రాంచ్‌తో 24 గంటల కస్టమర్ కేర్ సెంటర్ సేవలు, ఏటీఎమ్ కమ్ డెబిట్ కార్డ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్‌తో పాటు రిటైల్, అగ్రి, ఎంఎస్ఎంఈ రంగాల్లో సేవలు అందించనుంది. ఈ మేరకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రోహిత్ రిషి, హయతత్‌నగర్ బ్రాంచ్ మేనేజర్ ప్రియాంకతో కలిసి సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఓఎమ్ దేశంలోని 28 రాష్ట్రాలు, 5 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 2,200 కంటే ఎక్కువ శాఖలతో 30 మిలియన్ల మంది వినియోగదారులకు సేవలందిస్తున్నట్లు తెలిపారు.



# అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు

### మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: సీడీపీవో వినీతాదేవి

ఆర్కేపురం, జనవరి 24: ఆడపిల్లలను ప్రోత్సహించి అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తారని సీడీపీవో వినీతాదేవి తెలిపారు. బుధవారం సరూర్‌నగర్ డివిజన్‌లోని ఐసీడీఎస్ కార్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడబిడ్డను మగ బిడ్డలతో పాటు సమానంగా చూడాల్సిన బాధ్యత తల్లి దండ్రులపై ఉందన్నారు. ఆడబిడ్డ అని తెలుసుకొని పురిటిలోనే చంపేసే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఆడబిడ్డలకు విద్య, పోషణ విషయంలో చట్టపరమైన హక్కులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్య వివాహాలు చేయకుండా తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నారాయణమ్మ, సావిత్రి, కల్యాణి, వనజ, అనిత, యాదగిరి, తీగ, రఘు, జ్ఞానకుమారి, హర్షిత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మీర్‌పేట సీఐ కాశీవిశ్వనాథ్

## చోరీ.. ఇద్దరు అరెస్ట్

బడంగ్‌పేట, జనవరి 24: జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు మీర్‌పేట సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు. బుధవారం మీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పగటిపూట పల్సర్ బైక్‌పై తిరుగుతూ తాళం వేసిన ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు చోరీ చేస్తున్నారని తెలిపారు. మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన షేక్ అమీర్ (25), బాలాపూర్ మండలం మల్లాపూర్ బాబానగర్‌కు చెందిన షేక్ ఫిరోజ్ (25), నిజామాబాద్ జిల్లా ఆటోనగర్‌కు చెందిన అమీర్ (23)ను నిందితులుగా గుర్తించి అరెస్ట్ చేశామని తెలిపారు. ఈనెల 13న అల్మాస్‌గూడ విశాఖనగర్‌లో జరిగిన చోరీపై మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ ఏఈ శ్రీనివాస్, ప్రవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా దొంగలు పట్టుబడ్డారని చెప్పారు. ఇదివరకే నిందితులపై తెలంగాణతో పాటు మహారాష్ట్రలో 20కి పైగా కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితుల నుంచి రూ.6.80లక్షలు రికవరీ చేశామని.. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు.

## నవతరం యూత్ పటిష్టతకు కృషి

కందురకూరు, జనవరి 24 : నవతరం యూత్ పటిష్టతకు కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం సీతారామశాస్త్రి ఫంక్షన్‌హాల్‌లో యువజన సంఘం సభ్యుల సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా మహేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, సొడపు వెంకటేశ్ గౌడ్, ఎండీ అజీజ్, బొక్క దీక్షిత్‌రెడ్డి, రఘుబాబు, వెంకటేశ్, శివకుమార్ గౌడ్, సభ్యులు పాల్గొన్నారు.



పధానమంత్రి ఫొటోతో సెల్ఫీ బ్యానర్ వద్ద ఎస్టేట్ మేనేజర్, చీఫ్ ఇంజినీర్ డాక్టర్ షేక్ గౌస్ మొహినుదీన్, శాస్త్రవేత్తలు డాక్టర్ ఉమ్మలనేని రాజాబాబు, శ్రీనివాసమూర్తి తదితరులు

# సెల్ఫీ పాయింట్ ప్రారంభం

సైదాబాద్, జనవరి 24: కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ, డీఆర్‌డీవో ప్రధాన కార్యాలయం ఆదేశాల మేరకు కంచన్‌బాగ్‌లోని డీఆర్‌డీవో టౌన్‌షిప్ బుద్ద సర్కిల్ వద్ద అమృత భూమి–అమృత కాలం బ్యానర్‌ను ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (ఆర్అండ్‌డీ) అధికారులు ఏర్పాటు చేశారు. బుధవారం సాయంత్రం విశిష్ట శాస్త్రవేత్త, డైరెక్టర్ జనరల్ (క్షిపణులు,వ్యూహాత్మక వ్యవస్థలు) డాక్టర్ ఉమ్మలనేని రాజాబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఎల్ విశిష్ట శాస్త్రవేత్త, డైరెక్టర్ జీఏ. శ్రీనివాసమూర్తి, డీఆర్‌డీవో ఎస్టేట్ మేనేజర్, చీఫ్ ఇంజినీర్ డాక్టర్ షేక్ గౌస్ మొహినుద్దీన్, డాక్టర్ అనిల్ ఖురానా, కమాండర్ ఎం.ఎల్. నారాయణ, వైస్ చైర్మన్, ఎస్టేట్ మేనేజ్‌మెంట్ అడ్వైజరీ కమిటీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కిచన్నగారి లక్ష్మారెడ్డి

# హామీలు అమలు చేస్తాం

ఆర్కేపురం, జనవరి 24 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆర్కేపురం డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం డివిజన్ మాజీ అధ్యక్షుడు పున్న గణేశ్‌నేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పద్మావతి కల్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కిచ్చెనగారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, పీసీసీ మెంబర్ దేప భాస్కర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. గురువారం 25వ తేదీన మధ్యాహ్నం ఎల్బీస్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ బూత్ ఇన్‌చార్జిల సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వస్తున్నారని, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పున్న నిర్మల, చిలుకూరి లక్ష్మీరామాచారి, తాడేపల్లి వెంకటేశంగుప్తా, తల్లాటి రమేశ్ నేత, శివ, పున్న రమేశ్, జెల్ల జగన్నాథం, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

కందుకూరు, జనవరి 24 : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. నేదునూరు గ్రామానికి చెందిన అఫ్జల్ బేగ్‌ను పార్టీ మండల కో–ఆర్డినేటర్‌గా నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, బుక్క పాండు రంగారెడ్డి, పాపగాల్ల రవీందర్, వరికుప్పల రాజు, అల్లె శంకర్, పోతర్ల తిరుపతయ్య, శ్రీను, నర్సింహ, వరుణ్ పాల్గొన్నారు.